నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4 PM
www.suryaa.com
సోమవారం
21-07-2025
పేజీలు: 02




## పులస చేప @ రూ.22,000

యానాం గౌతమి గోదావరికి ఎర్ర నీరు పోటెత్తిన సమయంలో మత్స్యకారులకు చిక్కుతున్న పులస చేపలు. ఈ క్రమంలో యానాంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు చిక్కిన సుమారు రెండు కేజీల బరువున్న పులస. వేలంపాటలో అక్షరాలా రూ.22,000 పలికిన పులస చేప. మరో జాలరికి లక్ తగిలింది. అతని వలలో అచ్చమైన పులస పడింది. యానాం ప్రాంతానికి చెందిన మత్స్యకారుడు మల్లాడి ప్రసాద్ మాత్రం ఏటా ఒకసారి లక్కీగా మారిపోతున్నాడు! ఈసారి కూడా ఆయన వలలో పడిన చేప వేలంలో భారీ రేటు పలికింది. శనివారం యానాం రాజీవ్ బీచ్ వద్ద నిర్వహించిన చేపల వేలంలో.. కేజీన్నర బరువున్న పులస చేప ఏకంగా రూ.22 వేలకు అమ్ముడైంది. పొన్నమండ రత్నం అనే మహిళ ఈ చేపను వేలంలో కొనుగోలు చేశారు. గతేడాది కూడా ఇదే మల్లాడి ప్రసాద్ వలలో పులస చేప పడింది. అప్పుడు అది రూ.23 వేలకు అమ్ముడైంది. ప్రసాద్ అంటే గంగమ్మకు కాస్త ఎక్కువే అంటున్నారు స్థానిక జాలర్లు.



## పెద్ది కోసం ఇంత హార్డ్ వర్క్

రామ్ చరణ్ మాస్ లుక్, పవర్‌ఫుల్ ప్రెజెన్స్ చూసిన తర్వాత సినిమా మీద హైప్ మరింత పెరిగిపోయింది. ఈ చిత్రం కోసం రామ్ చరణ్ బాడీ లాంగ్వేజ్, ఫిజిక్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తాజాగా ఆయన ట్రైనింగ్ సమయంలో తీసిన ఫోటోను షేర్ చేస్తూ,"Changeover for #PEDDI" అంటూ క్యాప్షన్ ఇచ్చారు.ఆ ఫోటోలో చరణ్ గుబురు గడ్డం, రఫ్ హెయిర్‌స్టైల్, సిక్స్ ప్యాక్ బాడీతో హాలీవుడ్ హీరో మాదిరి కనిపించారు. ఈ లుక్ చూసిన అభిమానులు "ఇది ఊర మాస్ అంతే!", "పెద్ది బాక్సాఫీస్‌ను బద్దలు కొడుతుంది" అంటూ సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.ఈ సినిమాలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. అలాగే చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందించడం మరో హైలైట్. బుచ్చిబాబు డైరెక్షన్, చరణ్ మాస్ పవర్, రెహమాన్ మ్యూజిక్.. ఈ కాంబినేషన్‌పై భారీ అంచనాలు నెలకొనేలా చేశాయి.




# ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి నేటికి 150 రోజులు

'హస్తవాసి కోసం పోతే లిస్ట్ వాచీ పోయిందట!' ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్ పరిస్థితి అట్లనే ఉన్నది. మరో మూడేండ్లయినా ఎస్ఎల్బీసీ సొరంగం పనులు తిరిగి మొదలయ్యే సూచనలు కనిపిం చకపోగా.. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ మాత్రం మొత్తం ప్రాజెక్టునే మూడేండ్లలో పూర్తి చేస్తామంటూ ఉత్త బీరాలు పలుకుతున్నారు. 2008లో మొదలుపెట్టిన శ్రీశైలం ఎడమగట్టు కాలువ పనులు 17 ఏండ్లయినా పూర్తిచేయని కాంగ్రెస్ పాలకుల నిర్వాకం తెలిసినవాళ్లు మాత్రం.. మూడేండ్లలో ప్రాజెక్టు పూర్తిచేస్తా మన్న మంత్రి మాటలు విని లోలోపల నవ్వు కుంటున్నారు. ఎస్సెల్బీసీలో రెండు టీబీఎంలు ఉండేవి. రెండువైపులా నుంచి సొరంగం తవ్వేందుకు వాటిని వాడారు. శ్రీశైలం వైపున ఉన్న మిషన్.. సొరంగం కూలిన ఘటనలో తుక్కుతుక్కయ్యింది. రెండోది నాగర్కర్నూల్ జిల్లా వైపున ఉన్న అవుట్ లెట్ టన్నెల్లో ఉన్నది. అసలు సొరంగ రహస్యం ఇక్కడే దాగి ఉన్నది. వాస్తవా నికి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండో టీబీఎంనే పరుగులు పెట్టిస్తామని ప్రభుత్వ పెద్దలు హంగామా చేశారు. ఒక మంత్రి ఏకంగా అమెరికా వెళ్లి టీబీఎం బేరింగ్ తయారీని స్వయంగా పరిశీ లించి వచ్చారు. 'బేరింగ్ అదిగో.. ఇదిగో' అంటూ ఏడాదిపాటు ఊరిం చారు. చివరికి బేరింగ్ రాకపోవడంతో దాన్ని అలా ఉంచేసి.. శ్రీశైలం వైపు ఉన్న టీబీఎంతో సొరంగం తవ్వడం మొదలు పెట్టారు. అదీ మూణ్నాళ్ల ముచ్చటే అయ్యింది. సొరంగం కుప్పకూలడంతో అదికాస్తా తుక్కుతుక్కయ్యింది.

## మలేరియా నిర్మూలనకి కేంద్రం చర్యలు



భారత్ మలేరియా నిర్మూలన దిశగా కీలక ముందడుగు వేసింది. భారత వైద్య పరిశోధన మండలి, భువనేశ్వర్‌లోని రీజనల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనాలజీ సంయుక్తంగా 'అడ్‌ఫాల్సివాక్స్' అనే స్వదేశీ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తున్నాయి. ఈ వ్యాక్సిన్ ను మలేరియాకు కారణమయ్యే అత్యంత ప్రమాదకరమైన ప్లాస్మోడియం ఫాల్సిపారమ్ పరాన్నజీవి యొక్క రెండు కీలక దశలను లక్ష్యంగా చేసుకుని రూపొందించారు. ప్రీ-క్లినికల్ పరీక్షల్లో ఈ వ్యాక్సిన్ అద్భుతమైన ఫలితాలను చూపింది. ఇది ప్లాస్మోడియం ఒకే దశను లక్ష్యంగా చేసుకునే సాంప్రదాయ వ్యాక్సిన్‌లతో పోలిస్తే విస్తృత రక్షణను అందిస్తుందని, రోగనిరోధక వ్యవస్థ నుంచి మలేరియా పరాన్నజీవి తప్పించుకునే అవకాశం తక్కువగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. దీర్ఘకాల రోగనిరోధక శక్తిని అందిస్తుందని, ఈ వ్యాక్సిన్ సాధారణ గది ఉష్ణోగ్రత వద్ద 9 నెలలకు పైగా స్థిరంగా ఉంటుందని పరీక్షలు సూచిస్తున్నాయి. ఈ వ్యాక్సిన్‌ను లాక్టోకాకస్ లాక్టిస్ బ్యాక్టీరియా ఉపయోగించి తయారు చేశారు, ఇది వ్యక్తులను రక్షించడమే కాకుండా మలేరియా వ్యాప్తిని కూడా తగ్గిస్తుంది. ఐసీఎంఆర్ ఈ వ్యాక్సిన్ టెక్నాలజీని పరిశ్రమలకు, తయారీదారులకు నాన్-ఎక్స్‌క్లూజివ్ ఒప్పందాల ద్వారా లైసెన్స్ చేయాలని యోచిస్తోంది.

## 20 కోసం అమ్మనే గొడ్డలితో నరికి చంపాడు




గంజాయికి బానిసైన ఓ వ్యక్తి.. రూ.20 కోసం కన్న తల్లినే దారుణంగా గొడ్డలితో నరికి చంపాడు. ఈ దిగ్భ్రాంతికరమైన సంఘటన హర్యానాలోని నుహ్ జిల్లాలోని జైసింగ్‌పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. రూ.20 ఇవ్వడానికి నిరాకరించడంతో 56 ఏళ్ల మహిళను ఆమె కొడుకు నరికి చంపాడని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపి వివరాల ప్రకారం.. కొడుకు మాదకద్రవ్యాలకు బానిసై చాలా కాలంగా గంజాయి, నల్లమందు సేవిస్తున్నాడు. ఈ క్రమంలో నిందితుడు జంషెడ్ తన తల్లి రజియాను రూ.20 అడగగా.. ఆమె డబ్బు ఇవ్వడానికి నిరాకరించింది. దీనితో ఆగ్రహించిన అతను తన తల్లిని గొడ్డలితో దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. తల్లి చనిపోయిన తర్వాత జంషెడ్ మృతదేహం ఉన్న ఇంట్లోనే రాత్రంతా గడిపాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని అతన్ని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. అనంతరం రజియా మృతదేహాన్ని కుటుంబానికి అప్పగించారు. నాలుగు నెలల క్రితమే రజియా భర్త ముబారక్ మరణించాడని పోలీసులు చెప్పారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.



## మాళవిక హాట్ లుక్స్

హీరోయిన్ మాళవిక మోహనన్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇన్నాళ్లు తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. ఇక ఇప్పుడు రాజా సాబ్ సినిమాతో తెలుగు తెరకు పరిచయం కాబోతుంది. ప్రభాస్, డైరెక్టర్ మారుతి కాంబోలో రాబోతున్న ఈ సినిమా పై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. అయితే ఓ సినిమా కోసం మాళవిక కేవలం రెండు వారాల్లోనే 8 కిలోల బరువు పెరిగిందట. అంతకు ముందు 14 రోజుల్లోనే బరువు తగ్గింది. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మాళవిక.. తన ఫిట్నెస్ సిక్రెట్ రివీల్ చేసింది. ఒక సినిమాలో తన పాత్ర కోసం కేవలం 14 రోజుల్లోనే 8 కిలోల బరువు తగ్గిందట. అది తనకు చాలా కష్టమైన దశ అని చెప్పుకొచ్చింది.తక్కువ కేలరీలు ఉన్న ఆహారం తీసుకున్నానని.. అదే సమయంలో శారీరకంగా చాలా కష్టపడి స్టంట్స్,



## హిందీని ప్రజలపై రుద్దాలని చూస్తున్నారు

దేశానికి జాతీయ భాష అవసరం లేదని, హిందీని తమపై రుద్దకూడదని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారిన హిందీ భాషా అంశంపై ఆయన మాట్లాడారు. జైపూర్‌లో జరిగిన టాక్ జర్నలిజం 2025లో భాగంగా జరిగిన చర్చలో భాష విషయంలో గట్టి వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశంలో కేటీఆర్, విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థి జాతీయ భాష గురించి అడగగా... హిందీ జాతీయ భాష కాదని, భారతదేశంలో అనేక అధికారిక భాషలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు."ఏ భాష అయినా భావవ్యక్తీకరణకు ఓ సాధనం మాత్రమే. అది ఒక సాంస్కృతిక చిహ్నం. భారత్ లో 20 అధికారిక భాషలు, 300 అనధికార భాషలు ఉన్నాయి. హిందీ మాట్లాడేవారు ఎక్కువ ఉన్నారని హిందీ భాషను మా మీద రుద్దుతామంటే కుదరదు. తెలుగు భాషను జాతీయ భాషగా చేయాలని ప్రతిపాదిస్తే మిగతా ప్రాంతాల వారు ఒప్పకుంటారా? 70-80 ఏళ్ళ దేశం బాగుంటే, మళ్లీ జాతీయ భాష ఎందుకు?" అని ప్రశ్నించారు.




## UPI లావాదేవీల్లో మనమే టాప్

(UPI) లావాదేవీల్లో ప్రపంచంలోనే భారత్ టాప్‌గా నిలిచిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) తెలిపింది. 'గ్రోయింగ్ రిటైల్ డిజిటల్ చెల్లింపులు: ది వాల్యూ ఆఫ్ ఇంటర్‌ఆపరబిలిటీ' పేరిట ఐఎంఎఫ్ ఇటీవల విడుదల చేసిన నోట్ ప్రకారం యూపీఐ వేగవంతమైన వృద్ధి కారణంగా భారత్ రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపులలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచింది. నేడు మన దేశంలో ప్రతి నెలా 1800 కోట్లకు పైగా యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయని ఐఎంఎఫ్ పేర్కొంది.

సూర్య EVENING EDITION 4PM
www.suryaa.com

# రష్యాలో భూకంపం

రష్యాలో భారీ భూకంపం సంభవించింది. రష్యా తీరంలో సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైనట్లు అధికారులు తెలిపారు.
పెట్రోపవ్‌లావ్‌స్కీ-కామ్చాట్కా నగరానికి 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహాసముద్రంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతకుముందు దాదాపు గంట వ్యవధిలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్లు యూఎస్‌జీఎస్ తెలిపింది. వీటిలో 7.4 తీవ్రతతో కూడిన భూకంపం వల్ల సునామీ వచ్చే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. దీంతో కమ్చట్కా ద్వీపకల్పానికి పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, ఆస్తినష్టం, ప్రాణనష్టం గురించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం



అందలేదు. ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా అధికారులు సూచించారు.



## జులై 23న మరోసారి మోడీ విదేశీ ప్రయాణం

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జులై 23 నుంచి 26 వరకు బ్రిటన్, మాల్దీవుల్లో నాలుగు రోజుల అధికారిక పర్యటనకు వెళ్ళనున్నారు. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వాణిజ్యం, భద్రత మరియు ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా కొనసాగనుంది.



## కొత్త నటులతో లవ్ స్టోరీ?

ఫీల్ గుడ్ చిత్రాల దర్శకుడు శేఖర్ కమ్ముల ఇటీవల 'కుబేర' (Kubera) చిత్రంతో బాక్సాఫీస్ దగ్గర మంచి విజయాన్ని అందుకున్నాడు. అక్కినేని నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న లీడ్ రోల్స్‌లో నటించిన ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో విజయం సాధించింది. ఇక ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో స్ట్రీమింగ్‌కు కూడా వచ్చేసింది. అయితే, ఈ సినిమా తర్వాత శేఖర్ కమ్ముల తన తర్వాతి చిత్రాన్ని నేచురల్ స్టార్ నానితో చేయబోతున్నట్లు తెలిపాడు. ఈ సినిమాకు నాని కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే, నానికి ఉన్న లైనప్ దృష్ట్యా ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కేందుకు చాలా సమయం పడుతుంది. దీని కారణంగా శేఖర్ కమ్ముల ఇప్పుడు ఓ లవ్ స్టోరీని సిద్ధం చేసే పనిలో ఉన్నాడట. ఈ కథను ఇప్పటికే ఆయన ప్రారంభించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమా కోసం కొత్త నటీనటులను తీసుకోవాలని ఆయన ఆలోచిస్తున్నాడట. ఈ సినిమాతో పాటు నాని చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ వర్క్ కూడా చేయాలని ఆయన భావిస్తున్నాడట. మరి ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందో తెలియాలంటే శేఖర్ కమ్ముల నుంచి ఓ ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.



## ముంబై రైలు పేలుళ్ల కేసులో బాంబే హైకోర్టు సంచలన తీర్పు

ముంబై రైలు పేలుళ్ల ఘటనలో బాంబే హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో శిక్ష పడిన 12 మందిని నిర్దోషులుగా ప్రకటించింది. వీరిలో ఉరిశిక్ష పడిన ఖైదీలు కూడా ఉండటం గమనార్హం. శిక్ష పడిన ఈ 12 మందిపై అభియోగాలను నిర్ధారించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైనందున వారిని నిర్దోషులుగా తేల్చినట్లు కోర్టు తన తీర్పులో వెల్లడించింది. సరిగ్గా 19 ఏళ్ల క్రితం అంటే 2006 జులై 11న ముంబై పశ్చిమ రైల్వే లైన్‌లోని పలు సబర్బన్ రైళ్లలో వరుసగా బాంబు పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మారణహోమంలో 190 మంది వరకూ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 800 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక న్యాయస్థానం 2015 అక్టోబర్‌లో 12 మంది నిందితులను దోషులుగా తేల్చింది. వీరిలో ఐదుగురికి మరణశిక్ష విధించగా.. మరో ఏడుగురికి జీవితఖైదు విధిస్తూ అప్పట్లో తీర్పు వెలువరించింది. అందులో ఒకరు 2021లో కరోనా కారణంగా నాగ్‌పూర్ జైల్లో మృతి చెందాడు.

## నా ఎదుగుదలకి కారణం మా అమ్మే

ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ప్రముఖ మీడియా పాడ్‌కాస్ట్‌లో ఆసక్తికర అంశాలు పంచుకున్నారు., ఇంట్లో, ఆఫీస్‌లో తన తండ్రి చంద్రబాబును ఎలా పిలుస్తారనే విషయంపై స్పందించారు. "కింద ఫ్లోర్‌లో ఉంటే ఆయన నా బాస్. పై ఫ్లోర్‌లో ఉంటే ఆయన నా నాన్న. రాజకీయాలు ఇంట్లోకి రావు, ఆఫీస్‌లోకి పర్సనల్ మేటర్స్ రావు. అవి మేము గీసుకున్న కచ్చితమైన హద్దులు. ఇంట్లో ఉన్నప్పుడు ఆయనను నాన్నా అని పిలుస్తాను.తన కెరీర్ లో తల్లి నారా భువనేశ్వరి పాత్రను కూడా ప్రస్తావించారు. "మా అమ్మ నా పట్ల చాలా బాధ్యతాయుతంగా వ్యవహరించింది. నా ఎదుగుదల కోసం అన్ని రకాలుగా త్యాగం చేసింది. నా చదువు, కెరీర్ మరియు ఇతర అంశాల్లో నాకు మార్గదర్శనం చేసింది" అని వివరించారు. ఇక తమ కుటుంబ వ్యాపారంలో ఐదు సంవత్సరాలు పనిచేసిన తర్వాతే తాను రాజకీయాల్లోకి వచ్చానని లోకేశ్ చెప్పారు. అప్పటినుంచి ఫుల్ టైమ్ రాజకీయవేత్తగా కొనసాగుతున్నానని తెలిపారు.



## ఇండిగో విమానానికి తప్పిన ప్రమాదం

తిరుపతి (రేణిగుంట) విమానాశ్రయం నుండి హైదరాబాద్ వెళ్లే ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. తిరుపతి విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి, విమానాన్ని దాదాపు 40 నిమిషాల పాటు గాల్లో చక్కర్లు కొట్టించి, చివరికి తిరిగి మళ్లీ తిరుపతిలోనే సురక్షితంగా ల్యాండ్ చేశాడు.ల్యాండింగ్ క్లియరెన్స్ ఆలస్యం కావడంతో పైలట్ గాల్లో చక్కర్లు కొట్టించాడు. అయితే, విమానం ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు విమానంలో సాంకేతిక లోపం గుర్తించడంతో సర్వీస్‌ను రద్దు చేస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది.వెంటనే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు విమానాశ్రయంలోనే ఆందోళన వ్యక్తం చేశారు. తమ గమ్యస్థానానికి వెళ్లే ఏర్పాట్లు చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేశారు. అయితే ప్రయాణికులకు టికెట్ డబ్బులు తిరిగి చెల్లిస్తామని ఇండిగో పేర్కొంది.



## అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా అరెస్ట్.. వీడియో పోస్ట్ చేసిన ట్రంప్

అధ్యక్ష ఎన్నికల్లో భారీగా అక్రమాలకు పాల్పడినట్లు అమెరికా మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామాపై సంచలన ఆరోపణల వేళ.. డొనాల్డ్ ట్రంప్ పోస్ట్ చేసిన ఓ వీడియో తీవ్ర చర్చనీయాంశమైంది. ఎఫ్‌బీఐ అధికారులు ఒబాను అరెస్టు చేసినట్లు ఏఐ వీడియోను తన సామాజిక మాధ్యమం ట్రూత్‌లో పోస్టు చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని పేర్కొన్నారు. ఓవల్ ఆఫీసులో ట్రంప్‌తో భేటీ అయిన సందర్భంలో మాజీ అధ్యక్షుడు ఒబామాను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు అరెస్టు చేసినట్లుగా ఆ వీడియో ఉంది. ఒబామా చేతుల్ని వెనక్కి విరిచి మరీ అధికారులు బేడీలు వేసినట్లుగా దానిని రూపొందించారు. ఆ సమయంలో ట్రంప్ నవ్వుతూ కనిపించారు. అనంతరం ఖైదీ దుస్తుల్లో ఉన్న ఒమాబా కటకటాల్లో ఉన్నట్లుగా అందులో చూపించారు. ఆ వీడియోలో తొలుత ఒబామా మాట్లాడుతూ.. చట్టానికి అధ్యక్షుడు అతీతుడే అన్నట్లుగా ఉంది. ఆ వెంటనే పలువురు రాజకీయ నేతలు చట్టం కంటే ఎవరూ ఎక్కువ కాదు అని పేర్కొన్నట్లు ఉంది. ప్రస్తుతం ఈ వీడియో తెగ వైరల్ అవుతున్నది.

## పదవికైనా రాజీనామా చేస్తా




కొంతకాలంగా పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇటీవలే బీజేపీకి రాజీనామా చేయడం తెలిసిందే. తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ హైకమాండ్ చెబితే, ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని అన్నారు. బీజేపీ పెద్దల నిర్ణయాన్ని పాటిస్తానని తెలిపారు. ఇవాళ బోనాల సందర్భంగా నగరంలోని సింహవాహిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న రాజాసింగ్, అనంతరం మీడియాతో మాట్లాడారు. గోషామహల్ అంటే బీజేపీ అడ్డా అని, ఇక్కడ ఉప ఎన్నిక వచ్చినా తనకేమీ అభ్యంతరం లేదని చెప్పారు. ఎవరు పోటీ చేసినా తానేమీ బాధపడనని స్పష్టం చేశారు. అంతేగాకుండా, తాను ఏ పార్టీలోకి వెళ్లనని అన్నారు.

## మృణాల్ హాట్ లుక్

సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు చాలా మందిని వెంటాడుతున్న సమ్యసల్లో డిప్రషన్ ఒకటి. చాలా మంది సినీ సెలబ్రెటీలు చాలా మంది డిప్రషన్ సమస్యను ఎదుర్కొన్నారు. కొంతమంది సినిమాల విషయంలో.. మరికొంతమంది రిలేషన్స్ షిప్స్ విషయంలో డిప్రషన్ లోకి వెళ్లారు. కొంతమంది డిప్రషన్ నుంచి బయట పడ్డారు.. మరికొంతమంది మాత్రం డిప్రషన్ వల్ల కెరీర్ కోల్పోయారు.. మరికొంతమంది ప్రాణాలు కూడా కోల్పోయారు.సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు చాలా మందిని వెంటాడుతున్న సమ్యసల్లో డిప్రషన్ ఒకటి. చాలా మంది సినీ సెలబ్రెటీలు చాలా మంది డిప్రషన్ సమస్యను ఎదుర్కొన్నారు. కొంతమంది సినిమాల విషయంలో.. మరికొంతమంది రిలేషన్స్ షిప్స్ విషయంలో డిప్రషన్ లోకి వెళ్లారు. కొంతమంది డిప్రషన్ నుంచి బయట పడ్డారు.. మరికొంతమంది మాత్రం డిప్రషన్ వల్ల కెరీర్ కోల్పోయారు.. మరికొంతమంది ప్రాణాలు కూడా కోల్పోయారు.





## జూలై 25న కింగ్డమ్ ట్రైలర్

సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన భారీ చిత్రం "కింగ్డమ్" కోసం అందరికీ తెలిసిందే. మంచి అంచనాలు సెట్ చేసుకున్న ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఈ గ్యాప్ లో ట్రైలర్ ఇంకా రావాల్సి ఉంది. అయితే ఈ ట్రైలర్ పై లేటెస్ట్ న్యూస్ తెలుస్తోంది. దీని ప్రకారం ట్రైలర్ ఈ జూలై 25న విడుదల చేస్తున్నట్టుగా తెలుస్తోంది. సో విజయ్ అభిమానులు ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి సాలిడ్ ట్రీట్ ఆరోజున ఉంటుంది అని చెప్పవచ్చు. ఇక ఈ సినిమాకి అనిరుద్ సంగీతం అందిస్తున్నాడు అలాగే సితార ఎంటర్టైన్మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.